సాక్షి
విశాఖపట్నం
గురువారం । 19 । సెప్టెంబర్ । 2024



నేటి నుంచి దివ్య కళా మేళా

దివ్యాంగులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయ స్థాయి దివ్య కళా మేళా గురువారం నుంచి జరగనుంది. 8లో



స్వచ్ఛత మనందరి బాధ్యత

స్వచ్ఛతా హీ సేవలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని మేయర్ హరివెంకటకుమారి పిలుపునిచ్చారు. 8లో



తీరంలో నాగార్జున సందడి

సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం తీరంలో సందడి చేశారు. విశాఖ అందాలను తనివితీరా ఆస్వాదించారు. 8లో

‘తల్లికి వందనం’ ఊసేలేదు?



నాకు ఇద్దరు పిల్లలు. పాప నాలుగో తరగతి, బాబు 8వ తరగతి చదువుతున్నాడు. కూటమి అధికారంలోకి వస్తే తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇంతవరకు తల్లికి వందనం పథకానికి సంబంధించి ఉలుకూ.. పలుకూ లేదు. ఫీజులు కట్టాలని పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. తల్లికి వందనం డబ్బులు ఎప్పుడు ఇస్తారా అని ఎదురు చూస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి ద్వారా ఎంతో ప్రయోజనం పొందాను.

– టి.వరలక్ష్మి, పాతకొవ్వాడ

రూ.1,500 ఎప్పుడిస్తారు?



మాకు ఇద్దరు అబ్బాయిలు. ఇంటర్ చదువుతున్నారు. నా భర్త ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అద్దె ఇంట్లో ఉంటున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 19 నుంచి 59 ఏళ్ల మధ్య గల ప్రతీ మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామన్నారు. ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయలేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారనే కూటమికి ఓటు వేశాం. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే.

– మీసాల జయలక్ష్మి, సత్యానగర్

భృతి అందేదెప్పుడో?



నేను డిగ్రీ వరకు చదువుకున్నాను. గతంలో ప్రైవేట్ జాబ్ చేసేవాడిని. ఎన్నికల్లో గెలిస్తే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు/నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు, లోకేష్ హామీ ఇవ్వడంతో.. పోటీ పరీక్షలపై దృష్టి సారించాను. ప్రభుత్వం నిరుద్యోగభృతిపై ఊసే ఎత్తడం లేదు. కోచింగ్ సెంటర్, స్టడీ మెటీరియల్‌కు ఎంతో ఖర్చు అవుతోంది. ఇదంతా కుటుంబానికి ఆర్థికంగా భారం. వెంటనే నిరుద్యోగ భృతి అందజేయాలి.

– కందుల సంతోష్, 62వ వార్డు

రైతుకు సాయం దక్కదా?



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత సుఖీభవ పేరిట రైతులకు రూ.20 వేలు ఇస్తామన్న హామీ ఇంకా అమలుకు నోచుకోలేదు. మేము వరి, కొబ్బరి, మొక్కజొన్న, అరటి సాగుచేస్తున్నాం. ఈ ఏడాది ప్రభుత్వ సాయం అందకపోవడంతో అప్పులు చేయాల్సి వచ్చింది. వెంటనే ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేయాలి.

– నగిరెడ్ల రాంబాబు, వలందపేట

సూపర్ సిక్స్..

వంచన ఫిక్స్

బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ | 100 రోజులైనా ఒక్క పథకమూ అమలు కాలేదు | ‘ఆరు’ నూరైనా అమలు చేయాలంటున్న జనం


బాబు సూపర్ 6: ప్రతి మహిళకు నెలకు రూ.1,500



జిల్లాలో మొత్తం లబ్ధిదారులు **9,21,561**

జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌కు కలిపి ఇవ్వాల్సిన మొత్తం రూ.**552.93** కోట్లు

బాబు సూపర్ 6: ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం



జిల్లాలో మొత్తం రైతులు **27,955**

ఈ ఏడాది రైతులకు ఇవ్వాల్సింది రూ.**55.91** కోట్లు

బాబు సూపర్ 6: ప్రతి తల్లికి రూ.15 వేలు తల్లికి వందనం



1 నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు

ప్రభుత్వ విద్యా సంస్థల్లో **75,502**

ప్రైవేటు విద్యా సంస్థల్లో **2,64,465**

మొత్తం లబ్ధిదారులు **3,39,967**

ఏడాదికి ఇవ్వాల్సిన మొత్తం రూ.**509.95** కోట్లు

బాబు సూపర్ 6: ఇంటికో ఉద్యోగం లేదా రూ.3వేల నిరుద్యోగ భృతి



జిల్లాలో మొత్తం గృహాలు **6,39,699**

వివిధ సంస్థల్లో పనిచేస్తున్న వారి సంఖ్య **3,40,560**

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులున్న ఇళ్ల సంఖ్య సుమారు **3.55** లక్షలు

జిల్లాలో ఉన్న నిరుద్యోగుల సంఖ్య సుమారు **4,50,000**

ఇంటికో ఉద్యోగం ఇవ్వాల్సిన గృహాలు సుమారు **2.95** లక్షలు

వీరికి నెలకు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి రూ.**135** కోట్లు

బాబు సూపర్ 6: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



జిల్లాలో మొత్తం అర్హులైన మహిళలు **11,70,705**


బాబు సూపర్ 6: ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు



గ్యాస్ కనెక్షన్లు **6.30** లక్షలు

ఏడాదికి ఇవ్వాల్సిన ఉచిత సిలిండర్లు **18,90,000**

ఇవ్వాల్సిన మొత్తం రూ.**153.27** కోట్లు



నేను మారిన మనిషిని. ప్రజల మనిషినంటూ నరం లేని నాలుకలా వరాలు గుప్పించడం.. అందలమెక్కాక అబ్బే సాధ్యం కాదంటూ మాట మార్చేయడం చంద్రబాబుకు బాగా అలవాటైన విద్య. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ కొండంత రాగం తీసిన చంద్రబాబు, పవన్ .. అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ కొట్టలేం.. డకౌట్ అయిపోతామంటూ చేతులెత్తేస్తున్నారు. ఎండమావులు దప్పిక తీర్చవు.. చంద్రబాబు మాటలేవీ వాస్తవాలు కావన్నది రాష్ట్రంలోని ఐదుకోట్ల మందికీ తెలుసు. కానీ.. సూపర్‌సిక్స్ పేరుతో ‘మాయ’ఫెస్టో తీసుకొచ్చి.. ఒక ఎత్తు కాకపోతే.. మరో ఎత్తు.. ఒక వ్యూహం కాకపోతే మరో వ్యూహం అన్నట్లుగా.. హామీల వర్షం కురిపించేసి జనంతో ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చి 100 రోజులు కావస్తున్నా.. హామీలు అమలు చేయకుండా మెల్లగా జారుకుంటున్నారు.

– సాక్షి, విశాఖపట్నం

అధికారంలోకి రాకముందు ఒక మాట.. వచ్చిన తర్వాత మరో మాట.. ఇదీ చంద్రబాబు నైజం. నోటికొచ్చిన హామీలిచ్చి.. వాటిని తుంగలో తొక్కడం.. లేదంటే.. నిబంధనల చట్రంలో బందీలుగా మార్చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. సూపర్ సిక్స్‌తో విప్లవాత్మక మార్పులు వస్తాయంటూ ఊదరగొట్టి.. ఇప్పుడు అమ్మో భయమేస్తోంది.. సిక్స్ కొట్టడం సాధ్యం కాదు.. ప్రజలంతా గమనించాలంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు. తల్లులందరికీ వందనమంటూ వంగి వంగి నమస్కారాలు పెట్టిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది కాదు.. వచ్చే ఏడాదంటూ తెగేసి చెప్పేశారు. ఇంటికో ఉద్యోగమంటూ ప్రతి చోటా ఊకదంపుడు ఉపన్యాసమిచ్చిన బాబు.. ఇప్పుడు ఇంటికో అబద్ధమనే పథకాన్ని ప్రారంభించారు. నిరుద్యోగులకు భృతి అంటూ మరోసారి బూటకపు మాటలతో బురిడీ కొట్టించి.. యువత ఆశలపై నీళ్ల చల్లారు. ప్రతి మహిళకూ ఆర్థిక ఆసరా కల్పిస్తామంటూ ఇచ్చిన హామీ అమలుకు అతివలు ఆశగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఎప్పుడొస్తాయా అంటూ ఏజెన్సీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. బస్సెక్కిన ప్రతిసారీ ఫ్రీ ఎప్పుడని మహిళలంతా అడుగుతున్నారు.

ఉచిత బస్సు వస్తుందా?



ఎన్నికల్లో చంద్రబాబు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు దీనిపై విస్తృతంగా ప్రచారం చేశారు. పక్క రాష్ట్రాల్లో ఏ విధంగా అమలు చేస్తున్నారో చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావస్తోంది. ఇప్పటికీ ఉచిత బస్సు ప్రయాణం అమలు కాలేదు. అసలు ఉచిత బస్సు ప్రయాణం ఉన్నట్టా? లేనట్టా?

– మరడాన మంగ, మహారాణిపేట

ఇంకా సిలిండర్ రాలేదు



నిత్యావసర ధరలు పెరగడంతో కుటుంబ పోషణ తలకు మించిన భారం అవుతోంది. ఈ సమయంలో ప్రతీ ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో చాలా సంతోషించాం. మా వరకు ఏడాదికి 11 వరకు గ్యాస్ సిలిండర్లు అవసరమవుతాయి. గ్యాస్ సిలిండర్లు అందిస్తే ఉపశమనంగా ఉంటుంది. ప్రభుత్వం స్పందించాలి.

– వియ్యపు నాగమణి, త్రినాథపురం

ఎన్నికల సమయంలో టీడీపీ నేతల ప్రచార ప్రగల్భాలు

- సంక్షేమం, అభివృద్ధి కలగలిసిన పథకాలు మన సూపర్ సిక్స్..
  – సోషల్ మీడియలో విశాఖ ఎంపీ భరత్
- ప్రజల కష్టాలు చూసి చంద్రబాబు–పవన్ సూపర్–6 హామీలు ప్రకటించారు.
  – విశాఖ తూర్పులో జరిగిన సభలో మంత్రి లోకేష్
- సకల జనుల సర్వతోముఖాభివృద్ధే మా అజెండా..
  – ప్రత్యేక ఇంటర్వ్యూలో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు
- రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం
  – ఆనందపురం ప్రచారంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
  – 57వ వార్డులో జరిగిన ప్రచారంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు
- కూటమి ప్రభుత్వంలో ఏడాదికి 3 సిలిండర్లు ఉచితం
  – 34వ వార్డు ప్రచారంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం



వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం ఇంటింటి తలుపు తట్టింది. ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ క్యాలెండర్ ఏర్పాటు చేసి హామీలు అమలు చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, ఆసరా.. ఇలా ఒకటా రెండా.. ఇచ్చిన ప్రతి హామీ అమలైంది. ఇంటింటా సంక్షేమం వెల్లివిరిసింది.

గత ప్రభుత్వ హయాంలో జిల్లా ప్రజలకు చేకూరిన లబ్ధి

పథకం	లబ్ధిదారులు	బదిలీ చేసిన నగదు
వైఎస్సార్ ఆసరా	2,85,061	638,15,98,523
అమ్మ ఒడి	4,25,001	963,67,40,556
అర్చకులకు కరోనా భృతి	521	26,05,000
జగనన్న చేదోడు	19,602	53,62,80,000
కోవిడ్ సాయం	4,41,096	441,096,000
పంట బీమా	8,471	19,52,54,250
ఈబీసీ నేస్తం	9,134	22,95,30,000
హౌసింగ్(డీబీటీ)	47,881	307,18,23,773
ఇమామ్స్	20	1,00,000
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	7,769	5,73,71,520
జగనన్న తోడు(వడ్డీ)	28,278	1,23,77,674
జగనన్న తోడు(రుణాలు)	56,537	82,80,80,000
జగనన్న వసతి దీవెన	1,26,845	137,13,66,671
జగనన్న విద్యా దీవెన	1,35,050	372,17,29,003
వైఎస్సార్ కల్యాణమస్తు	924	5,49,20,000
వైఎస్సార్ కాపునేస్తం	10,092	40,49,55,000
వైఎస్సార్ లా నేస్తం	109	65,40,000
వైఎస్సార్ మత్స్యకార భరోసా	17,585	45,56,50,000
వైఎస్సార్ నేతన్న నేస్తం	52	26,16,000
పాస్టర్లకు భృతి	810	40,50,000
వైఎస్సార్ రైతు భరోసా	1,03,933	468,36,84,950
సున్నా వడ్డీ పంట రుణాలు	15,171	3,72,73,463
సున్నా వడ్డీ	3,80,916	114,13,44,822
వైఎస్సార్ వాహన మిత్ర	30,398	102,69,20,000
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	47,843	35,10,83,275
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	78,593	312,82,62,940
వైఎస్సార్ బీమా	3,479	51,09,30,000
వైఎస్సార్ చేయూత	1,05,526	452,63,81,250
వైఎస్సార్ పెన్షన్ కానుక	2,00,227	1820,11,97,000
మొత్తం	25,86,924	5794,99,37,897

అమ్మ ఒడితో అండగా నిలిచారు



నాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు ఇంటర్, కుమార్తె 8వ తరగతి చదువుతోంది. తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని చెప్పారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు నాలుగు నెలలవుతోంది. తల్లికి వందనం పథకం ద్వారా రూ.30 వేలు వస్తుందని ఆశపడ్డా. ఇంత వరకు ఈ పథకం ఊసే లేదు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకాన్ని నిర్ణీత సమయానికి అమలు చేసి అండగా నిలిచారు.

– కూండ్రపు అరుణ, మంగప్పయ్యగారిపూరు, పరవాడ మండలం

మే లోనే సాయం అందించారు



జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రిగా అయిన తర్వాత ఐదేళ్లా క్రమం తప్పకుండా అమలు చేశారు. ముఖ్యంగా రైతులను అన్ని విధాలా ఆదుకున్నారు. పెట్టుబడి సాయం, ఈ క్రాప్ నమోదు, రైతు భరోసా కేంద్రాలు, పంటల బీమా, పంట గిట్టుబాటు ధర, పంటల కొనుగోలుతో అండగా నిలిచారు. ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి మేలోనే మొదటి విడతగా రైతులకు పెట్టుబడి సాయం అందించేవారు. ఏడాదికి రూ.13,500 సాయం రైతులకు అందేది. దీంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకునేవాళ్లం.

– చిల్ల వెంకటరమణ, చిప్పాడ

అలవికాని హామీలు.. ఇవిగో సాక్ష్యాలు



క్లుప్తంగా

జిల్లా రిజిస్ట్రార్‌గా ఉపేంద్ర

విశాఖ సిటీ: జిల్లా రిజిస్ట్రార్‌గా టి.ఉపేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇప్పటి వరకు ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తించారు. శ్రీకాకుళం రిజిస్ట్రార్ కె.మన్మథరావును విశాఖ జిల్లా రిజిస్ట్రార్(ఎంవీ అండ్ ఏ)గా నియమించారు.

ప్రతి రోజూ లడ్డూల విక్రయాలు

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఇక నుంచి ప్రతి రోజూ తిరుమల లడ్డూలు విక్రయించనున్నట్లు ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు. ఇప్పటి వరకు వారంలో మూడు రోజులు మాత్రమే లడ్డూలు విక్రయించే వారమని, భక్తుల కోరిక మేరకు ప్రతి రోజూ విక్రయిస్తామని పేర్కొన్నారు.

జెడ్సీలకు జోన్ల కేటాయింపు

సాక్షి, విశాఖపట్నం: వివిధ ప్రాంతాల నుంచి జీవీఎంసీకి బదిలీపై వచ్చిన జోనల్ కమిషనర్లకు జోన్లు కేటాయిస్తూ కమిషనర్ పి.సంపత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. భీమిలి జోన్-1 కమిషనర్‌గా పి.ప్రేమ ప్రసన్నవాణిని నియమించారు. జోన్-2(మధురవాడ) కమిషనర్‌గా పి.సింహాచలం, జోన్-3(ఆశీల్‌మెట్ట) కమిషనర్‌గా కె.శివప్రసాద్, జోన్-4(సూర్యాబాగ్) కమిషనర్‌గా మల్లయ్యనాయుడు, జోన్-5(జ్ఞానాపురం) కమిషనర్‌గా బి.రాము, జోన్-6(గాజువాక) కమిషనర్‌గా బీఆర్ఎస్ శేషాద్రి నియమించారు.

కేకే లైన్‌లో రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం: కిరండూల్, బచేలి ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు దంతేవాడ వరకు మాత్రమే నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు. విశాఖపట్నం-కిరండూల్(08551) పాసింజర్ ఈ నెల 19 నుంచి 25వరకు, కిరండూల్-విశాఖపట్నం(08552) పాసింజర్ ఈనెల 20 నుంచి 26 వరకు, విశాఖపట్నం-కిరండూల్(18514) నైట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19 నుంచి 25 వరకు, కిరండూల్-విశాఖపట్నం(18513) నైట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు కిరండూల్-దంతేవాడ మధ్య రాకపోకలు సాగించవని పేర్కొన్నారు.

కోడెనాగు హల్‌చల్

కొమ్మాది: ఎండాడలోని నర్సరీలో బుధవారం ఏనిమిదిన్నర అడుగుల కోడెనాగు కలకలం రేపింది. నిర్వాహకులు వెంటనే స్నేక్ క్యాచర్ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న శ్రీనివాస్ పామును చాకచక్యంగా పట్టుకుని జనాలు లేని ప్రాంతంలో విడిచి పెట్టారు.



కోడె నాగును పట్టుకున్న స్నేక్ క్యాచర్ శ్రీనివాస్

నేటి నుంచి సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలు

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, విశాఖ ఋషిపీఠం సత్సంగసభ సంయుక్త ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో గురువారం నుంచి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనములు, శివపదం సంకీర్తన యజ్ఞం ప్రారంభంకానుంది. ఈ నెల 21వ తేదీ వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని అకాడమీ ప్రతినిధులు తెలిపారు.

స్వచ్ఛత మనందరి బాధ్యత

- మేయర్ హరివెంకటకుమారి



మేయర్, కలెక్టర్‌కు చెక్ అందజేస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు



చెత్త సేకరిస్తున్న మేయర్ గొలగాని హరివెంకట కుమారి, కలెక్టర్ హరేందిర ప్రసాద్

బీచ్‌రోడ్డు: 'స్వచ్ఛతా హీ సేవ'లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పిలుపునిచ్చారు. జీవీఎంసీ, ఏపీ టూరిజం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్.కె.బీచ్‌లో బుధవారం కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌తో కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ స్వచ్ఛతా హీ సేవ సెల్ఫీ బూత్‌లను ఆవిష్కరించి.. మాట్లాడారు. విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టిన జీవీఎంసీ కార్మికులను అభినందించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖ నగరం ఇప్పటికే దేశంలో నాలుగో స్థానంలో ఉందని.. ప్రథమ స్థానాన్ని దక్కించుకోవాలంటే ప్రజలందరి సహకారం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత అలవాటుగా కావాలన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయొద్దని సూచించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 83 ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయని.. వాటిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛతా హీ సేవలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ.. అవగాహన సదస్సులు, ర్యాలీలు, మార్‌థాన్‌లు, పోటీలు, ఎంపిక చేసిన ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. అనంతరం విజయవాడలో పారిశుధ్య పనులు చేపట్టిన కార్మికులకు రెండు జతల వస్త్రాలు అందించారు. సఫాయి మిత్ర వర్కర్లను మేయర్, కలెక్టర్, కమిషనర్ సత్కరించారు. 'స్వచ్ఛతా హీ సేవ' పోస్టర్‌ను విడుదల చేసి.. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతిజ్ఞ చేశారు. వ్యర్థాల తరలింపు వాహనాల కొనుగోలుకు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతినిధులు రూ.7 లక్షల చెక్కును మేయర్‌కు అందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, జెడ్పీ సీఈవో సత్యనారాయణ, ఏపీ టూరిజం అధికారి జ్ఞానవేణి, కార్పొరేటర్ పి.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ అకౌంట్లతో మోసం చేసిన మహిళ అరెస్ట్

విశాఖ సిటీ: ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్‌లో నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసి మోసం చేస్తున్న మహిళను సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన ఒక మహిళకు గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. అందులో మీ అమ్మాయి నాతో చాటింగ్ చేస్తోందని, తమ ఇద్దరికీ పెళ్లి చేయాలని కోరారు. షాక్‌కు గురైన తల్లిదండ్రులు తమ అమ్మాయి పేరు మీద ఉన్న సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలించారు. ఈ క్రమంలో తమ అమ్మాయి పేరు మీద ఒక ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ అకౌంట్ ఉన్నట్లు గుర్తించారు. తమ అమ్మాయి అకౌంట్ నుంచి ఫొటోలు డౌన్‌లోడ్ చేసుకొని ఆ నకిలీ అకౌంట్‌లో అప్‌లోడ్ చేసినట్లు గ్రహించారు. ఆ నకిలీ అకౌంట్ల నుంచి అబ్బాయిలతో చాటింగ్ చేసి తమ నెంబర్ అందులో ఇచ్చినట్లు తెలుసుకున్నారు. దీంతో వెంటనే వారు విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టగా హైదరాబాద్‌కు చెందిన నాగిరెడ్డి ఇందిరా(38) ఈ నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసి చాటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు అక్కడకు వెళ్లి ఆమెను విశాఖకు తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించారు. ఆమెకు సహకరించిన మరికొంత మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు పర్యటన

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు (ఎన్‌సీఎస్‌సీ) వడ్డేపల్లి రాంచందర్ పర్యటించారు. కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబుతో స్టీల్‌ప్లాంట్‌కు వచ్చిన ఆయన సీఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉక్కు హెచ్ఆర్‌డీ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ఉక్కు యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉక్కు హౌస్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈడీ (వర్క్స్) బిల్డింగ్‌లోని మోడల్ రూమ్‌ను సందర్శించారు. అధికారులు ఆయనకు ఉక్కు తయారీ ప్రక్రియ గురించి వివరించారు. తరువాత బీఎఫ్-2, కోక్‌ఓవెన్స్, వైర్ రాడ్ మిల్-3 విభాగాలను సందర్శించారు. సమావేశంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) ఎస్.సి.పాండే, డైరెక్టర్ (కమర్షియల్) జి.వి.ఎన్.ప్రసాద్, లైజన్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్‌ను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.



ఉక్కు హౌస్ ప్రాంగణంలో మొక్కలు నాటిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్

గ్రీన్ విశాఖగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాఖ సిటీ : నగరాన్ని గ్రీన్ విశాఖగా మార్చడమే తమ లక్ష్యమని వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అన్నారు. బుధవారం వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో కైలాసగిరిపై విత్తన బంతులను వెదజల్లే కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యంతో పర్యావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని, తద్వారా భూతాపం పెరిగి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలన్నారు. మర్రి, రావి, జువ్వి, చింత, ఏనుగు గురువింద, దిరిసిన, పొగడ, నిద్ర గన్నేరు, ఇలా సుమారు 35 రకాల వృక్షజాతులకు చెందిన విత్తనాలను, మట్టితో చేసిన సుమారు 3 వేల బంతులను గ్రీన్ క్లైమేట్ పర్యవేక్షణలో కైలాసగిరిపై చల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కార్యదర్శి దాట్ల కీర్తి, డీఎఫ్ఓ శాంతి స్వరూప్, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకుడు రత్నం, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ తదితరులు పాల్గొన్నారు.



విత్తన బంతులను పరిశీలిస్తున్న మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

కార్పెంటర్ హత్య కేసులో నలుగురి అరెస్ట్

అల్లిపురం: వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సినీ ఫక్కీలో కార్పెంటర్‌ను హత్య చేసిన ఘటన స్థానికంగా సంచలనం రేపింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలివీ.. రంగిరీజువీధి, బాబాజీ కొండకు చెందిన భరణిక రాము(35) కార్పెంటర్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. వారం రోజుల కిందట కొత్తరోడ్డులోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌కు గరికిన సతీష్, భమిడిపాటి రాజేష్‌తో కలసి ఆయన వెళ్లాడు. మద్యం విషయంలో అక్కడ జరిగిన గొడవలో సతీష్ బీరు బాటిల్‌తో రాము తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటికే వీరి మధ్య చిన్న పాటి గొడవలు ఉండటంతో.. రామును ఎలాగైనా చంపాలని వీరు సమయం ఎదురు చూస్తున్నారు. పలు మార్లు చంపేస్తానని రాముకు బెదిరింపులకు కూడా పాల్పడ్డాడు. కాగా.. చల్లపల్లి కుంచయ్య రాముకు వరసకు మేనమామ. కుంచయ్య, సతీష్, రాజేష్ సన్నిహితులు. వీరు ముగ్గురు సోమవారం జరిగిన గణేష్ విగ్రహ నిమజ్జనంలో రామును హతమార్చేందుకు పన్నాగం పన్నారు. దీంతో రామును కుంచయ్య గణేష్ నిమజ్జనానికి వెళ్దామని సోమవారం రాత్రి బైక్‌పై తీసుకుని వెళ్లాడు. మరో బైక్‌పై సతీష్, వాసుపల్లి అప్పన్న, రాజేష్ వెళ్లారు. నిమజ్జనం అనంతరం రాము, కుంచయ్య బైక్‌పై తిరిగి వస్తున్నారు. అఫీషియల్ కాలనీ మొదటి వీధి వద్దకు చేరుకునే సమయానికి సతీష్, రాజేష్, మరికొంత మంది కలసి వారిని బైక్‌ను అడ్డుకున్నారు. దీంతో కుంచయ్య అక్కడ నుంచి పరారయ్యాడు. ఒంటరిగా మిగిలిన రాముపై దాడికి పాల్పడ్డారు. రాము అక్కడ నుంచి పారిపోతుండగా అప్పన్న, రాజేష్ వెంటాడి అతని తల, మెడపై, కడుపులో 18 చోట్ల పొడిచారు. దీంతో రాము అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్థానికులు హరి, చిన్ని మరికొంత మంది రామును రాత్రి 12.30 గంటల సమయంలో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 1.35 గంటల సమయంలో రాము మరణించాడు. అతని భార్య మహేశ్వరి యోచన దేవి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు రాజేష్, సతీష్, అప్పన్న, కుంచయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బ్యాంక్ ఖాతాలు విక్రయించిన ఒకరు అరెస్ట్

విశాఖ సిటీ: సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలు విక్రయిస్తున్న ఒకరిని విశాఖ సైబర్ క్రైం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన కొంత మంది యువతీ, యువకులకు పార్ట్‌టైమ్ జాబ్స్(టాస్కులు) పేరుతో 77429 12754 నంబర్ నుంచి మెసేజ్‌లు వచ్చాయి. టాస్కులు ఆడితే చాలా డబ్బులు వస్తాయని అందులో ఉండడంతో కొంత మంది ఆసక్తి చూపించారు. ముందుగా సులువగా ఉండే టాస్కులు ఇచ్చి కొంత డబ్బులు వేశారు. తర్వాత వారికి కమీషన్ ఆశ చూపించారు. కమీషన్ ఆధారిత టాస్క్ గేమ్స్ కింద వారిని నియమించుకునేలా ఫేక్ వెబ్‌సైట్ డిజైన్ చేశారు. టాస్కులన్నీ పూర్తి చేసినప్పటికీ.. తాము చెప్పినట్లు చేయలేదని, ఇంకా టాస్కులు చేయాలని చెప్పి సుమారు రూ.86,28,961 వేయించుకుని మోసం చేశారు. అనంతరం బాధితులు మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సాంకేతికత సహాయంతో బాధితుల డబ్బు మహారాష్ట్రకు చెందిన వారి బ్యాంక్ ఖాతాలకు వెళ్లినట్లు గుర్తించారు. సైబర్ క్రైం పోలీసుల బృందం అక్కడకు వెళ్లి అకౌంట్ సప్లయర్ సుదీప్ బబ్లు దత్తను ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకువచ్చి అరెస్ట్ చేశారు.

విశాఖ ఈస్ట్ ఏసీపీగా లక్ష్మణమూర్తి



విశాఖ సిటీ: విశాఖ ఈస్ట్ ఏసీపీగా లక్ష్మణమూర్తి నియమితులయ్యారు. ఇప్పటి వరకు అనకాపల్లి జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు ప్రభుత్వం డీఎస్పీగా పదోన్నతి కల్పించింది. అలాగే ఈస్ట్ ఏసీపీగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 1995లో ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరిన ఆయన విశాఖలో అనేక పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐ, సీఐగా విధులు నిర్వర్తించారు. టాస్క్‌ఫోర్స్, త్రీటౌన్, పెందుర్తి, పీఎంపాలెం, భీమిలి, ఇంటెలిజెన్స్‌లో పనిచేశారు.

4,972 మంది లైసెన్స్‌లు తాత్కాలిక రద్దు

గోపాలపట్నం: హెల్మెట్లు ధరించకుండా ప్రయాణిస్తున్న 4,972 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లను మూడు నెలల పాటు తాత్కాలికంగా రద్దు చేశామని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుంచి జరుగుతున్న స్పెషల్ డ్రైవ్‌లో 11వ తేదీ వరకు 5,543 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఏడీసీలకు బాధ్యతల విభజన

సాక్షి, విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న అదనపు కమిషనర్లకు వివిధ శాఖల బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ పి.సంపత్‌కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తికి జీఏడీ, సెక్రటరీ, ఎలక్షన్స్, యూసీడీ, స్పోర్ట్స్, ఇంజినీరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, మ్యూజియం, పీజీఆర్ఎస్, ఏపీ సేవా, హార్టికల్చర్ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. మరో అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మకు ఆర్థికం, విద్య, డీడీవో, అకౌంట్స్, ప్రాజెక్టులు, ఐటీ, పీఆర్‌వో, లీగల్, హెచ్ఆర్‌డీ, ఆడిట్ బాధ్యతలు, ఏడీసీ ఆర్.సోమన్నారాయణకు పబ్లిక్ హెల్త్, రెవిన్యూ, ఆర్‌టీఐ, వార్డు సచివాలయాలు, పర్యావరణ శాఖల బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేశారు.

పలు రైళ్ల దారి మళ్లింపు

తాటిచెట్లపాలెం: దక్షిణ మధ్య రైల్వే పరిధి వరంగల్-కాజీపేట-హసన్‌పర్తి సెక్షన్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనుల నిమిత్తం ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు దారి మళ్లిస్తున్నట్లు, మరికొన్ని రీ షెడ్యూల్ చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు.

దారి మళ్లించిన రైళ్లు : ఈ రైళ్లు ఆయా తేదీల్లో దువ్వాడ, విజయవాడ, వరంగల్, బల్హార్షా మీదుగా కాకుండా విజయనగరం, రాయగడ, టిట్లాఘడ్, రాయ్‌పూర్, నాగ్‌పూర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.
- విశాఖపట్నం-న్యూఢిల్లీ-విశాఖపట్నం (20805 / 20806) ఏపీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22 నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు..
- విశాఖపట్నం-గాంధీదాం (20803) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26, అక్టోబరు 3వ తేదీల్లో..
- గాంధీదాం-విశాఖపట్నం(20804) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29, అక్టోబరు 6వ తేదీల్లో..
- విశాఖపట్నం-హజరత్ నిజాముద్దీన్ (12803) స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23, 27, 30, అక్టోబరు 4వ తేదీల్లో
- హజరత్ నిజాముద్దీన్-విశాఖపట్నం(12804) స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25, 29, అక్టోబరు 2,6వ తేదీల్లో
- పూరీ-ఓఖా(20819) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22,29వ తేదీల్లో
- ఓఖా-పూరీ (20820) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25, అక్టోబరు 2వ తేదీల్లో మళ్లించిన మార్గంలో ప్రయాణిస్తాయి.

గుంటూరు-పగిడిపల్లి మీదుగా.. : ఈ రైళ్లు వయా విజయవాడ-వరంగల్-సికింద్రాబాద్ మీదుగా కాకుండా మళ్లించిన గుంటూరు-పగిడిపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తాయి.
- విశాఖపట్నం-లోకమాన్య తిలక్ టెర్మినస్ (18519) ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, అక్టోబరు 2వ తేదీల్లో..
- లోకమాన్య తిలక్ టెర్మినస్-విశాఖపట్నం(18520) ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, అక్టోబరు 2వ తేదీల్లో
- ముంబయి-భువనేశ్వర్ (11019) కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25, అక్టోబరు 2వ తేదీల్లో
- భువనేశ్వర్- ముంబయి (11020) కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, అక్టోబరు 2వ తేదీల్లో..
- షాలిమర్- హైదరాబాద్ (18045) ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28, అక్టోబరు 5,6వ తేదీల్లో
- షాలిమర్- హైదరాబాద్ (18046) ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, 29, 30వ తేదీల్లో
- విశాఖపట్నం-సికింద్రాబాద్ (20833) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అక్టోబరు 7వ తేదీన..
- సికింద్రాబాద్-విశాఖపట్నం(20834) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29వ తేదీన గుంటూరు-పగిడిపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తాయి.
- యశ్వంత్‌పూర్-టాటానగర్(18112) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29వ తేదీన వయా గుంతకల్-నంద్యాల-గుంటూరు-విజయవాడ మీదుగా నడుస్తుంది.

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం.. చిన్నారి ప్రాణం తీసింది



చిన్నారి మృతదేహం వద్ద స్థానికుల ఆందోళన(ఇన్‌సెట్) చిన్నారి వేణుతేజ్(ఫైల్)

తగరపువలస: భీమిలి మండలం నారాయణరాజుపేట పంచాయతీకి చెందిన నాలుగేళ్ల చిన్నారి బాంధేపురపు వేణు తేజ్‌కు అతని స్కూల్ బస్సే యమపాశమైంది. ఇదే పంచాయతీకి చెందిన రమణ, ఆదిలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడు వేణు తేజ్ పద్మనాభం మండలం రేవిడి ఆంధ్రా స్కూల్‌లో నర్సరీ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో స్కూల్ బస్సులో గ్రామానికి చేరుకున్నాడు. అదే చివరిస్టాప్ కావడంతో డ్రైవర్ మజ్జి పైడినాయుడు బస్సును వెనక్కి తిప్పే క్రమంలో బాలుడిని ఢీకొట్టాడు. తలపై నుంచి పోనివ్వడంతో నుజ్జునుజ్జయి అక్కడికక్కడే చిన్నారి చనిపోయాడు. సంఘటన స్థలంలో హృదయ విదాకరమైన దృశ్యాన్ని చూసి స్థానికులు చలించిపోయారు. ప్రమాదం జరిగిన తర్వాత బస్సును ఆపకుండా డ్రైవర్ వెళ్లిపోయాడు. బస్సుకు క్లీనర్ లేకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి తండ్రి ఆనందపురం మండలం బోయపాలెంలోని మద్యం దుకాణంలో పనిచేస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే భీమిలి సీఐ బి.సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తమ కంటిదీపం ఆరిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్ వద్ద చిన్నారి తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. దీనిపై భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా గత నెల 10న మజ్జిపేట పంచాయతీలో మూడేళ్ల ఆద్య అనే బాలిక తాను చదువుతున్న స్కూల్ బస్సు దిగి దాటుతుండగా.. డ్రైవర్ నిర్లక్ష్యంతో అదే బస్సు కింద పడి మృతి చెందింది.

ఆంధ్రా పాఠశాల గుర్తింపు రద్దుకు నివేదిక

పద్మనాభం: రేవిడిలో నిబంధనలు పాటించని ఆంధ్రా స్కూల్ గుర్తింపు రద్దుకు డీఈవోకు నివేదిక పంపిస్తామని ఎంఈవో పి.రమణ తెలిపారు. నిబంధనలు పాటించకపోవడంతో విద్యార్థి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలతో పాటు గుర్తింపు రద్దుకు డీఈవోకు నివేదిక అందిస్తున్నట్లు వెల్లడించారు.

నేటి నుంచి దివ్య కళా మేళా

- ప్రారంభించనున్న కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

మహారాణిపేట : దివ్యాంగులు, దివ్యాంగ కళాకారులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన నిమిత్తం 'జాతీయ స్థాయి దివ్య కళా మేళా' గురువారం ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కేంద్ర దివ్యాంగ సాధికారత విభాగం జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి కలెక్టర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఏయూ హైస్కూల్ సమీపంలోని మెరైన్ గ్రౌండ్‌లో ఈ మేళాను గురువారం సాయంత్రం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించనున్నారని తెలిపారు. మొత్తం 100 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, 20 రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచుతారని వివరించారు. మేళా ఈనెల 29వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు దేశంలో 18 రాష్ట్రాల్లో ఇలాంటి మేళాలు జరిగాయని, తొలి సారిగా రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మేళాలో భాగంగా ఈ నెల 26వ తేదీన జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తీరంలో హీరో నాగార్జున సందడి

బీచ్‌రోడ్డు: ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం సాగరతీరంలో సందడి చేశారు. సినిమా షూటింగ్ నిమిత్తం విశాఖపట్నం వచ్చిన నాగార్జున యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను సాగరతీరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గుడివాడలో నాన్న అక్కినేని నాగేశ్వరరావు కట్టించిన కళాశాలలో యార్లగడ్డ చదివి ఉన్నత స్థానానికి చేరుకున్నారని.. తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉన్నారని చెప్పారు. ఆయనపై అభిమానంతో కలవడానికి వచ్చినట్లు చెప్పారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూటికుప్పల సూర్యారావు, ఆచార్య బాలమోహనదాసు, పైడా కృష్ణప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ముత్యాల నాయుడు తదితరులు నాగార్జునను కలిసిన వారిలో ఉన్నారు.



నగర ప్రముఖులతో హీరో నాగార్జున

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM

I.P. 44/2024

Between:

1. Tammineni Raja Venu Gopala Krishna, S/o T.Govinda Rao, Flat No-F4, Devalaya Ventures, BHPV Colony, Near C1 Zone Area Park, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam-51.
2. Smt. Tammineni Prameela Devi, W/o Tammineni Raja Venu Gopala Krishna, Flat No-F4, Devalaya Ventures, BHPV Colony, Near C1 Zone Area Park, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam-51. ...Petitioners

And:

1. Chantipalli Durga Narendra Reddy, S/o Munsi Reddy, D.No.30-6-20, Assam Gardens, Dabagardens, Visakhapatnam-20
2. Guruvelli Ramanjaneyulu, S/o Satyanarayana, D.No.39-18-156/1, Near Kunchammaba Gudi, Madhavadhara, Visakhapatnam-18
3. Rambha Avatharam, S/o Kannayya, Cherukuri Finance Corporation, residing at D.No.44-34-1/5F, Nandagiri Nagar, Railway New Colony, Visakhapatnam-16.
4. Smt. Vanapalli Komali, W/o Sanyasi Rao, First Floor, Gopala Krishna Residency, opposite C-1 Zone Park, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam-51
5. Smt. Vakada Bhagya Lakshmi, W/o Kunchayya Reddy, Cherukuri Finance Corporation, residing at D.No.44-6-3, Santoshi Matha Temple Street, Thatichetlapalem, Akkayyapalem, Visakhapatnam-16
6. Siddani Apparao, D.No.43-11-16, Subba Lakshmi Nagar, Passport office Backside, Visakhapatnam-16
7. K.Srinu D.No.58-28-28, Gavara Street, Butchirajupalem, Gopalapatnam, Visakhapatnam-27
8. Dayala Chinna Babu, S/o Chinna Babu, D.No.9-2-28, Elwinpeta, Kakinada-533004
9. Smt. Dayala Krishnaveni, W/o Chinnababu, D.No.9-2-28, Elwinpeta, Kakinada-533004
10. Pureddi Ananda Reddy, S/o Appala Swamy, D.No.58-25-63, Gavara Street, Butchirajupalem, Gopalapatnam, Visakhapatnam-27
11. Savirigana Chaitanya, S/o Vishwanadham, Gopalapuram village, Palakonda Mandal, Srikakulam District-532440
12. Mallipirthi Nageswara Rao, S/o Suryanarayana, D.No.40-30-39/1, Dharma Nagar, Ambedkar Street, Kancharapalem, Visakhapatnam-8
13. Smt. Uddala Gowri W/o Ramana, D.No.65-3-613/314/2, Ex-Servicemen Colony, Malkapuram, Visakhapatnam-11
14. G.Srinivas, S/o Venkateswara Rao, D.No.18-113/1, Krishna Nagar, Kommadi, Madhurawada, Visakhapatnam-48
15. Smt. Kadambala Santhi Mani, W/o Suryanarayana, D.No.11-270, TF-1, Athreya Nilayam, BMPS Road, Prasadampadu, Vijayawada-521108
16. Smt. Palla Nagamani, W/o Pasantha Kumar, Flat No.104, 1st Floor, Sai Aditya Towers, Bhaskar Gardens, Marripalem, Visakhapatnam-18
17. Smt. Kosti Kanaka Mahalakshmi, W/o Murali Krishna, D.No.30-27/1, Krishna Gardens, Dabagardens, Visakhapatnam-20
18. Bolla Guruva Reddy, Gayatri Auto Consultancy, residing at D.No.9-39/1, Vaibhava Nagar, Kommadi Road, Madhurawada, Visakhapatnam-48
19. Kappala Lakshmana Rao, S/o Bheemayya, D.No.8-147, 1st house, Suma School backside, Vadapalli, Kovvuru, W.G District-534350
20. Duvvala Suresh, D.No.11-16/1, Police station down, Near Sivalayam, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam-531173
21. Smt. Chintala Dhanalakshmi, W/o Murali Krishna, D.No.57-10/18, Subash Nagar, Kancharapalem, Visakhapatnam-8
22. Boddeti Santhosh Kumar, S/o Sanyasi Rao, D.No.58-19-55/2, NAD Qrts, No. P-272/E3, NAD, Visakhapatnam-9
23. Gottapu Srikanth, S/o Appala Naidu, Cherukuri Finance Corporation, residing at D.No.4-553, Narsapuram Village, Parvathipuram Mandal, Vizianagaram District-532255
24. Gottapu Appala Naidu, D.No.4-553, Narsapuram Village, Parvathipuram Mandal, Vizianagaram District-532255
25. Ballanki Venkatesh, S/o Veerraju, D.No.38-30-180, Sai Nagar, Hussain Nagar, Marripalem, Visakhapatnam-18
26. Singuru Gopala Rao, D.No.39-31-24/1/1, Gandhi Nagar-2, Near Ramalayam, Marripalem, Visakhapatnam-18
27. A.Venkata Reddy, bike mechanic, Railway New Colony, Visakhapatnam-16
28. P.Venkata Ramana, Thatichetlapalem, Visakhapatnam-16
29. G.Narasimha Murthy, Railway New Colony, Visakhapatnam-16
30. Rajapanthula Shankar Rao, S/o Mohan Rao, Cherukuri Finance Corporation, Near TATA Cars showroom, T.S.N. colony, Dondaparthy, Visakhapatnam-16
31. Aleti Neeli Mani W/o Rajapanthula Shankara Rao, Cherukuri Finance Corporation, Near TATA Cars showroom, T.S.N. colony, Dondaparthy, Visakhapatnam-16
32. Aleti Parvateesam, D.No.1-166, Srinivasa Nagar, Sambhavi street, Tekkali, Srikakulam District-532201
33. Alavalli Srinivasa Rao, S/o Gopala Krishna, Flat No.G4, Sri Sai Palace, Shanthi Nagar, NAD, Visakhapatnam-9
34. Sanapala Seetharam, S/o late Narasimhulu, D.No 39-7-12/3, Sector-8, Varma complex, Madhavadhara, Murali Nagar, Visakhapatnam-7
35. Sanapala Narasimhulu S/o Seetharam, D.No 39-7-12/3, Sector-8, Varma complex, Madhavadhara, Murali Nagar, Visakhapatnam-7
36. Sanapala Chinna Rao, Pharma company, residing at Flat No 501, D.No 39-6-73/3/4/1-1, Hema Shappire, Murali Nagar, Visakhapatnam
37. Sayyed Ameeruddin, S/o Vazeeruddin, D.No 44-27-32, Sivalayam street, Railway New Colony, Visakhapatanm-16
38. Muripindi Bhavani, W/o Kumar, D.No 1-2-57, Akkireddypalem, Near Hanuman temple, BHPV Post, Gajuwaka, Visakhapatnam-530012
39. Sampangi Jayaram, S/o Prakash Naidu, Cherukuri Finance Corporation, Near TATA cars showroom, T.S.N. colony, Dondaparthy, Visakhapatnam-16
40. Yalla Appa Rao, S/o Simhachalam, Cherukuri Finance Corporation, Near TATA cars showroom, T.S.N. colony, Dondaparthy, Visakhapatnam-16
41. Pureddi Yellayya Reddy, S/o Yellayya Reddy, D.No 58-25-63/3, Reddy weedhi, Butchirajupalem, Near Ramalayam, Gopalapatnam Post, Visakhapatnam-27
42. Medisetti Pavan Kumar, S/o Trinadh, D.No 25-86-62, Flat No 605, Car shed junction, P.M. Palem, Visakhapatnam-41
43. Medisetti Lakshmi, W/o Kalyanam, D.No 1-2-57, Chinna Akkireddypalem, BHPV Post, Gajuwaka, Visakhapatnam-12
44. Kurmani Sivudu, S/o Venu, D.No 143, Varun Motors backside, Ramnagar, Srungavarapukota, Vizianagaram District-535145 ..Respondents

GENERAL NOTICE

The public in general are hereby informed that the above named petitioners filed the above Insolvency Petition No 44/2024 to declare them as insolvents and the matter stands posted to **03-10-2024** for hearing. Therefore, the public are hereby informed that if anyone having objections in the above matter, please appear before the Honourable Court on **03-10-2024 at about 10-30 A.M.** and intimate the objections, failing which the matter will be decided exparte in your absence.

(By order of the court)

Visakhapatnam,
Date: 18-09-2024

MALLA TULASIRAM
ADVOCATE
VISAKHAPATNAM
Mobile No. 9348422444